# చలివేంద్రం ప్రారంభం



విజయనగరం ఫోర్ట్, న్యూస్‌లైన్ : రామ్‌తేజా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ వద్ద చలివేంద్రాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.జయచంద్రనాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శాసిపల్లి జపాన్‌లో ఉన్నప్పటికీ సొంత గెడ్డపై మమకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. చలివేంద్రం ఏర్పాటు వల్ల ఎంతోమంది బాటసారులకు దాహార్తి తీరుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.మురళీమోహన్‌పాల్గొన్నారు.